# పీసీ ఘోష్ నివేదికపై హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీ కుట్రలకు చెంపపెట్టు

**రాజకీయ అవసరాల కోసమే**
**కాళేశ్వరం ప్రాజెక్టు పై అసత్య ప్రచారం**
**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల**
**సతీష్ కుమార్ గారి ఆదేశం మేరకు**
**ఎల్కతుర్తి బిఆర్ఎస్ పార్టీ మండల**
**నాయకుల ఆధ్వర్యంలో**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 24 ప్రజా మంటలు :** బస్టాండ్ కూడలి వద్ద ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మనం ఒక వైపు బాధ్యత కలిగిన పౌరులుగా నాయకులుగా కమిషన్ విచారణకు హాజరై సహకరించాము నిజాలు అన్ని సాక్షాదారాలతో సహా స్పష్టంగా ముందు ఉంచాము అయితే కమిషన్ కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి వల్ల అడ్డగోలుగా రిపోర్టు రాసింది మనం కోర్టును ఆశ్రయించి కమిషన్ రిపోర్టులో ఉన్న అవకతవకలను అబద్దాలను కోర్టు దృష్టికి తీసుకెళ్ళాము కోర్టు మన మాటను మన వాదనలను అంగీకరించిశీది ఈ తీర్పు కేవలం కాంగ్రెస్ పార్టీ కాదు కాంగ్రెస్ పార్టీతో పాటు ఎన్డిఎస్ఏ పేరుతో నాటకాలు ఆడిన బిజెపి పార్టీకి కూడా చెంపపెట్టు అన్నారు ఇన్ని రోజులపాటు 90000 కోట్ల రూపాయల ప్రాజెక్టును లక్ష కోట్ల అవినీతి జరిగింది అంటూ దుర్మార్గమైన అసత్య పూరిత ప్రచారాన్ని ఈ రెండు పార్టీలు చేశాయి అయితే ఈ ప్రచారాన్ని తిప్పికొడుతూ హైకోర్టు ఇచ్చిన తీర్పు అత్యంత ముఖ్యమైనది ఒక రకంగా చెప్పాలి అంటే హైకోర్టు కాళేశ్వరం ప్రాజెక్టుకు మాత్రమే కాదు కాళేశ్వరం ప్రాజెక్టుని అంతు లేని దీక్షతో అత్యంత వేగంగా కట్టి రాష్ట్ర రైతాంగానికి అన్ని రకాలుగా అండగా నిలబడిన మన పార్టీ పెద్దలు కేసిఆర్ గారితో పాటు మన పార్టీ నాయకత్వానికి ఇచ్చిన క్లీన్ చీట్ ఇంతటి ముఖ్యమైన రాజకీయ పరిణామాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క వ్యక్తికి తెలియజేయాల్సిన బాధ్యత అవసరం మనపై ఉంది అన్నారు. అనంతరం సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ కాళేశ్వరంఅంటే ఒక మేడిగడ్డ కాదు మేడిగడ్డ అనేది ఒక బ్యారేజ్ మాత్రమే కాలేజేశ్వరం ప్రాజెక్టు అంటే మూడు బ్యారేజీలు 15 రిజర్వాయర్లు 20 లిఫ్ట్ ఇరిగేషన్ లు 250 మీటర్ల సోరంగం తో ఏర్పాటయింది కాళేశ్వరం ప్రాజెక్టు 300 పిల్లర్లు ఉన్న ప్రాజెక్టులో రెండు పిల్లర్ లు పాక్షికంగా పగుళ్లు వచ్చినంత మాత్రాన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని తప్పుడు ప్రచారం చేశారు అని తప్పుడు మాటలు మాట్లాడి ప్రాజెక్టును కూల్చే ప్రయత్నం చేశారు అని అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫ్లమయ్యారని అన్నారు అలాగే స్థానిక రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారు ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వాళ్ల ప్రాణాలతో



చెలగాటం ఆడుతున్నారన్నారు ఇంతటి దుర్మార్గపు ప్రభుత్వాన్ని ఎప్పుడు చూడలేదని ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చి శంకర్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారంతో పాటు వారి ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ ఎంపిటిసిల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కడారి రాజు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్. సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు మదార్. వివిధ గ్రామాల సర్పంచ్లు మునిగడప లావణ్య భాష బోయిన నీలా కొమురయ్య యాదవ్ . సీనియర్ నాయకులు దుగ్యాని సమ్మయ్య చెవుల కొమరయ్య ఎర్రబెల్లి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు

## గీత కార్మికులకు కాటమయ్య కిట్ల పంపిణీ పాల్గొన్న ఎమ్మెల్యే





**జగిత్యాలఏప్రిల్ 24(ప్రజా మంటలు)** :పట్టణ గొల్లపల్లి రోడ్డు మొతె ఎల్లమ్మ ఆలయం గౌడ సంఘం దగ్గర జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణానికి చెందిన కల్లుగీత కార్మికులకు 100శాతం సబ్సిడీతో కాటమయ్య రక్షణ కిట్ల ను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ఈదులు, తాళ్లు ఎక్కి కల్లు గీసే గౌడ సోదరుల కోసం 'కాటమయ్య రక్ష' కిట్లను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గొల్లపల్లి రోడ్డు లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గౌడ సోదరులకు కాటమయ్య కిట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో చాలాసార్లు ప్రమాదాల బారిన పడి గీత కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రమాదాల నివారణకు కాటమయ్య కిట్లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదాలను నివారించేందుకు ఆధునికతను జోడించి సేఫ్టీ కిట్లను ప్రభుత్వం తయారు చేసి అందిస్తుంది అని విన్నవించారు. గీత కార్మికులుసులువుగా తాటి చెట్లు ఎక్కేలా ఈ కిట్లను రూపొందించారు అని చెప్పారు.ప్రమాదవశాత్తు తాటి చెట్ల మీద నుంచి కింద పడకుండా ఈ పరికరాల్లో అత్యాధునిక టెక్నాలజీని వినియోగించారు అని వ్యాఖ్యానించారు. ఒక్కో కిట్లో మొత్తం 6 పరికరాలు ఉంటాయి అని తాడు, క్లిప్పులు, హ్యాండిల్స్, స్లింగ్ బ్యాగ్, లెగ్ లూప్ వంటివన్నీ వేర్వేరుగా ఉంటాయి అని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి సునీత,జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు మాజీ లైబ్రరీ ఛైర్మెన్ డా.చంద్ర శేఖర్ గౌడ్,సర్పంచ్ మహేష్,సి ఐ సర్వేశ్వర రావ్,పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పంజాల తిరుపతి గౌడ్,గౌడ సంఘం సభ్యులు,,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ అంశంపై కౌన్సిలర్లకు ఏడు రోజుల ముందు ఎజెండా కాపీ అందించాలి



**జగిత్యాల ఏప్రిల్ 24 ( ప్రజా మంటలు) :** మున్సిపల్ బడ్జెట్ అంశంపై ఏడు రోజుల ముందు ఎజెండా కాపీని కౌన్సిలర్ ల కు అందజేయాలని కౌన్సిలర్ ములస్తపు లావణ్య అన్నారుమున్సిపల్ సర్వ సభ్య సమావేశం శుక్రవారం నిర్వహించగా కౌన్సిలర్ మూలస్థం లావణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జగిత్యాల మున్సిపాలిటీలో కొత్తగా ఏర్పడిన నూతన కార్యవర్గంలో 29 మంది కొత్తగా ఎంపికైన సభ్యులు ఉన్నారని తెలిపారు.మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి కనీసం 7 రోజుల ముందు, సాధారణ సమావేశానికి 3 రోజుల ముందు ఎజెండాను అందించాల్సి ఉండగా, కేవలం ఒక రోజు ముందు మధ్యాహ్నం ఇవ్వడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని చైర్‌పర్సన్ మరియు కమిషనర్ ని కోరారు.అదేవిధంగా, కోర్టు కేసులకు సంబంధించి ఫీజులు చెల్లించడం మాత్రమే కాకుండా, ఆ కేసుల పూర్తి వివరాలను ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని సూచించారు. తద్వారా ప్రజలు అడిగే ప్రశ్నలకు సమగ్రంగా సమాధానాలు ఇవ్వగలమన్నారు.ఇక ఆటోలకు మైక్ సెట్లు కొనుగోలు అంశంపై మాట్లాడుతూ, కొనుగోలు ప్రక్రియలో పూర్తి నిబంధనలు పాటిస్తూ, నాణ్యమైన మరియు మన్నికైన సామగ్రిని మాత్రమే ఎంపిక చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రజాప్రయోజనాల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## ఘనంగా సత్య సాయి ఆరాధన మహోత్సవ వేడుకలు



**జగిత్యాల ఏప్రిల్ 24 (ప్రజా మంటలు)** :భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆరాధన ఉత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయము నగర సంకీర్తన అల్పాహార వితరణ రుద్ర పారాయణము రుద్రాభిషేకము మధ్యాహ్నం అర్హులైన వారికి వీల్ చైర్ ల పంపిణీ దుస్తుల పంపిణీ చేశారు.విచ్చేసిన భక్తులకు మహ నారాయణ సేవలో భాగంగా అన్న ప్రసాద వితరణ చేశారు. బాలవికాస్ పిల్లలచే సాయంత్రం భక్తి గీతాల ఆలాపన నిర్వహించారు. భక్తులు మహిళలు విశేషసంఖ్యలో పాల్గొన్నారు.

## భీమరాజుపల్లిలో ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం





**గొల్లపల్లి ఏప్రిల్ 24ప్రజా మంటలు :** గొల్లపల్లి మండలంలోని భీమరాజుపల్లి గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ చైర్మన్ బొమ్మన కుమార్ ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు విశేష పూజా కార్యక్రమాలుఉదయం నుండే ఆలయంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. స్వామివారి విగ్రహాలకు విశేష అభిషేక ము,అర్చనలు, నిర్వహించారు.గ్రామ నడిబొడ్డున కొలువైన బొడ్రాయి వద్ద విశేషా అభిషేకం నిర్వహించారు.అనంతరం భక్తులందరూ కలిసి హనుమాన్ చాలీసా పఠనం చేశారు. లోక కల్యాణార్థం నిర్వహించిన హోమ కార్యక్రమం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించేందుకు భీమరాజుపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొమ్మన కుమార్‌తో పాటు పలువురు ప్రముఖులు రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కందుకూరి కృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కందుకూరి రమాదేవి సర్పంచ్ కొలగాని శ్రీలత గంగాచారి ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ ఆలయ కమిటీ సభ్యులు భక్తులు వేడుకలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ట్రా“ఫికర్“ పై నిద్రలేచిన జగిత్యాల మున్సిపాలిటీ



**జగిత్యాల ఏప్రిల్ 24 (ప్రజా మంటలు) :** జగిత్యాలలో నానాటికి ట్రాఫిక్ ఇబ్బందులు పెరుగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం వ్యాపారస్తులు తమ దుకాణాల ముందు ప్రదర్శన కోసం ఎన్నో వస్తువులను ఉంచడంతో రోడ్డు పైన నడిచే పాదాచార్లకు వాహనాలకు ఇబ్బందులు ఎదురవడమే కాకుండా ఒక్కోసారి ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులదే బాధ్యత అన్నట్లుగా మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్నారు. మున్సిపల్ వారు ఆక్రమణ స్థలాల నుండి ఆక్రమణలు తొలగించడానికి మాత్రమే పోలీసుల సహకారం తీసుకోవాలని చట్టంలో ఉంది. సదరు విషయంపై అవగాహన లేని ప్రజలే కాకుండా అధికారులు సైతం అవగాహన రాహిత్యంతో ఉండడం ఇది ట్రాఫిక్ సమస్యగా పిలువబడుతుంది. వాస్తవానికి మున్సిపల్ సిబ్బంది ఆక్రమణ తొలగింపునప్పుడు ట్రాఫిక్ పోలీసుల సహకారాన్ని తీసుకోవడం మాత్రమే జరగాలన్న “ఆక్రమణ తొలగింపు“ మున్సిపల్ అధికారులదన్న చట్టంలోని అంశాన్ని మరవరాదు. జిల్లా కేంద్రంలో శుక్రవారం సాయంత్రం మున్సిపల్ సిబ్బంది ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ సహకారం తీసుకొని రోడ్లపై దుకాణాల ముందు ఉంచిన వస్తువులను ట్రాక్టర్లో మున్సిపల్ కు తరలించారు. ఇలాంటి చర్యలు నిరంతరం కొనసాగితే ట్రాఫిక్ ఇబ్బందులు తొలుగుతాయని ప్రజలు కోరుకుంటున్నారు. ఎప్పుడో ఒకరోజు నామమాత్రంగా “స్పెషల్ డ్రైవ్ పేరిట“ నిర్వహించి చేతులు దులుపుకుంటే ట్రాఫిక్ సమస్య యధాపూర్వస్థితిలోనే ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు.

## పంచాయతీరాజ్ దినోత్సవం ముఖ్య ఉద్దేశం పరిశుభ్రతతో కూడిన సమాజం నిర్మిద్దాం

**సర్పంచ్ నల్ల నీరజ**



**గొల్లపల్లి ఏప్రిల్ 24 ప్రజా మంటలు :** గొల్లపల్లి మండలం కేంద్రం లో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్వచ్ఛతపై కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ నల్ల నీరజ సర్పంచ్ మాట్లాడారు. మహాత్మా గాంధీ కలలుగన్న భారతదేశం కేవలం స్వాతంత్ర్యంతోనే కాదు పరిశుభ్రతతో కూడిన సమాజంతోనే సార్థకమవుతుందని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్యం కంటే పారిశుధ్యమే ముఖ్యం అనే గాంధీజీ ఆలోచనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.గ్రామ ప్రజలందరూ తమ ఇళ్లను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు చెత్త చెదారాన్ని ఎక్కడ పడితే అక్కడ వేయకుండా క్రమపద్ధతిలో నిర్వహించుకోవాలని గ్రామంలో శుభ్రతను కాపాడేందుకు అందరూ ముందుకు రావాలని ఆమె అన్నారు. నీటి సంరక్షణపై కూడా దృష్టి సారిస్తూ వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నీరజ, ఉప బుచ్చయ్య, కార్యదర్శి వార్డు సభ్యులు ఏఎన్ఎం ఆశ వర్కర్లు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చండీగఢ్ కు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ఈనెల 26న “చింతన్ శివిర్“ లో పాల్గొన్న మంత్రి అడ్లూరి**




**గొల్లపల్లి ధర్మపురి ఏప్రిల్ 14ప్రజా మంటలు అంకం భూమయ్య :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, దివ్యాంగులు, వయోవృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఈ నెల 25న చండీగఢ్ కు వెళ్లనున్నారు.కేంద్ర సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 26న నిర్వహించనున్న “చింతన్ శివిర్“ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు. ఈనెల 25వ హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి రాత్రి 7-30 గంటలకు మంత్రి బయలుదేరి రాత్రి 10:15 గంటలకు చండీగఢ్‌లోని షహీద్ భగత్ సింగ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంటారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన సంక్షేమ శాఖ మంత్రులతో పాటు న్యాయ శాఖ మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. తెలంగాణ రాష్ట్రం తరఫున రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ “చింతన్ శివిర్“ కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను మంత్రి వివరించనున్నారు. మంత్రి పర్యటన దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చండీగఢ్ ప్రభుత్వానికి మరియు సంబంధిత అధికారులకు సమాచారాన్ని అందజేశారు. చండీగఢ్ పర్యాటక ముగించుకొని ఈనెల 28వ తేదీన తిరిగి మంత్రి లక్ష్మణ్ కుమార్ హైదరాబాద్ చేరుకుంటారు.

## వరి ధాన్యం కుప్పలను పరిశీలించిన మాజీ జడ్పీ చైర్పర్సన్ వసంత



**సారంగాపూర్ ఏప్రిల్ 24 (ప్రజా మంటలు) :** మండల పర్యటనలో భాగంగా మండల కేంద్రంలోని వరి ధాన్య కుప్పలను రైతులతో కలిసి ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిన్న కురిసిన పడగళ్ల వర్షానికి తడిచిన ధాన్యాన్ని పరిశీలించి వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను తొందరగా ప్రారంభించి కొనుగోలు సజావుగా జరగాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు. కొనుగోలు సెంటర్లు కావలసిన గన్ని బ్యాగులు ట్రాన్స్‌పోటెషన్ మరియు హమాలీల కొరత లేకుండా చూడాలని అన్నారు. కొనుగోలు జరిగిన వారం లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని అన్నారు.బిఆర్ఎస్ హయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరి ధాన్యంకొనుగోలు చేశారని అన్నారు. ఈ పంటకైన రైతులకు క్వింటాల్ కి 500 చొప్పున బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రైతులకు ఇచ్చిన ఒక హామీని కూడా నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 24 గంటల కరెంటు నీళ్లు ఇవ్వలేదని ఎరువుల కొరత మరియు నకిలీ విత్తనాలతో రైతులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తేలు రాజు ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు ఎండబెట్ల ప్రసాద్ రామచందర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి ఉపేందర్ రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలకు నామినేటెడ్ పద్ధతితో రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చే కుట్ర



**జగిత్యాల ఏప్రిల్ 24 ( ప్రజా మంటలు)** :రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చే కుట్ర చేస్తుందని తాజా మాజీ సహకార సంఘాల అధ్యక్షులు ఐల్నేని సాగర్ రావు మహిపాల్ రెడ్డి రాజా సుమన్ రావు బి మధుసూదన్ రావు వెంకట మధు తదితరులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ సమావేశంలో సహకార సంఘాలకు నామినేటెడ్ విధానం అవలంబించాలని నిర్ణయించారని దీంతో ఈ పదవులు తమ అనుయాయులకు కట్టబెట్టి సహకార సంఘాలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చాలని ప్రయత్నాలు చేస్తే ఊరుకునేది లేదని కరాకండిగా పేర్కొన్నారు. నామినేటెడ్ విధానం అవలంబిస్తే సరియైన జవాబుదారితనం లోపించి రైతులు నష్టపోతారని అన్నారు .సహకార సంఘాల్లో రైతుల భాగస్వామ్యంతో మూలధనాన్ని ప్రోగు చేసుకొని నిర్వహించుకుంటున్నారని ఇవి లాభాల్లో కొనసాగుతున్నాయని అన్నారు. ఎలాంటి నిధులను సహకార సంఘాలకు ఇవ్వనటువంటి ప్రభుత్వం సహకార వ్యవస్థలో జోక్యం చేసుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికే ప్రభుత్వము 2000 కోట్ల రూపాయలు తమ మూలధనం నుండి రుణంగా తీసుకున్నదని రైతులకు సహకరించాల్సింది పోయి రైతుల అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న నిధి నుండి రుణం పేరిట తీసుకోవడం సరికాదని అన్నారు. జిల్లావ్యాప్తంగా 57 సహకార సంఘాలు ఉన్నాయని వాటి అన్నిటికీ ఎన్నికల విధానం లేకుండా నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయాలనుకోవడం మూర్ఖపు చర్య అని ప్రభుత్వం పునరాలోచించుకుని సహకార సంఘాలకు గతంలో లాగే ఎన్నికల విధానం కొనసాగించాలని లేనట్లయితే రైతులతో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని మంత్రితో పాటు ఎమ్మెల్యేలు రైతుల పక్షాన నిలబడి గత విధానం లాగే ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని అన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



**ఎల్కతుర్తి ఏప్రిల్ 24 ప్రజా మంటలు :** ఎల్కతుర్తి మండల కేంద్రానికి నూతనంగా విచ్చేసిన ఈ నరసింహారావు సబ్ ఇన్స్పెక్టర్ గారికి స్థానిక పోలీస్ స్టేషన్ లో కలిసి శు భాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించిన బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ మేకల స్వప్న మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ . మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదార్ స్థానిక సర్పంచ్ మునిగడప లావణ్య సూరారం సర్పంచ్ భాషా బోయిన నీల కొమురయ్య యాదవ్ మాజీ సర్పంచ్లు దుగ్యానికి సమ్మయ్య ఎర్రబెల్లి సంపత్ రావు మాజీ ఎంపిటిసి చెవుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర్యం కంటే పారిశుధ్యమే ముఖ్యంపరిశుభ్రతతో కూడిన సమాజం నిర్మిద్దాం

**ఇంద్ర నగర్ గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ పిలుపు**





**ఎల్కతుర్తి మార్చి 24 ప్రజా మంటలు** :మండలంలోని ఇంద్రనగర్ గ్రామంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రోజున స్వచ్ఛతపై ప్రత్యేక చైతన్య కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబాల రాజు మాట్లాడారు. మహాత్మా గాంధీ కలలుగన్న భారతదేశం కేవలం స్వాతంత్ర్యంతోనే కాదు పరిశుభ్రతతో కూడిన సమాజంతోనే సార్థకమవుతుందని ఆయన పేర్కొన్నారు. స్వాతంత్ర్యం కంటే పారిశు ధ్యమే ముఖ్యం అనే గాంధీజీ ఆలోచనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.గ్రామ ప్రజలందరూ తమ ఇళ్లను పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం తప్పనిసరిగా మరుగుదొడ్లు నిర్మించుకోవడంతో పాటు వాటిని వినియోగించుకోవాలని సూచించారు. బహిరంగ మలవిసర్జన వల్ల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని దాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు గ్రామస్థులు సహకరించాలని కోరారు.చెత్త చెదారాన్ని ఎక్కడ పడితే అక్కడ వేయకుండా క్రమపద్ధతిలో నిర్వహించుకోవాలని గ్రామంలో శుభ్రతను కాపాడేందుకు అందరూ ముందుకు రావాలని ఆయన అన్నారు. నీటి సంరక్షణపై కూడా దృష్టి సారిస్తూ వర్షపు నీటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని వివరించారు.స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను సాధించడంలో గ్రామ ప్రజల పాత్ర కీలకమని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ఒక అడుగు స్వచ్ఛత వైపు వేస్తే దేశం పూర్తిగా పరిశుభ్రంగా మారుతుందని అంబాల రాజు కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వార్డు సభ్యులు నక్క రాకేష్ కడారి వినేజ సందెల నరేష్ సాతూరి నరేష్ ఏఎన్ఎం ఆశ వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ం

## సహకార సంఘాలకు నామినేటెడ్ పద్ధతితో రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చే కుట్ర



**జగిత్యాల ఏప్రిల్ 24 ( ప్రజా మంటలు)** :రాష్ట్ర ప్రభుత్వం సహకార సంఘాలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చే కుట్ర చేస్తుందని తాజా మాజీ సహకార సంఘాల అధ్యక్షులు ఐల్నేని సాగర్ రావు మహిపాల్ రెడ్డి రాజా సుమన్ రావు బి మధుసూదన్ రావు వెంకట మధు తదితరులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ సమావేశంలో సహకార సంఘాలకు నామినేటెడ్ విధానం అవలంబించాలని నిర్ణయించారని దీంతో ఈ పదవులు తమ అనుయాయులకు కట్టబెట్టి సహకార సంఘాలను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చాలని ప్రయత్నాలు చేస్తే ఊరుకునేది లేదని కరాకండిగా పేర్కొన్నారు. నామినేటెడ్ విధానం అవలంబిస్తే సరియైన జవాబుదారితనం లోపించి రైతులు నష్టపోతారని అన్నారు .సహకార సంఘాల్లో రైతుల భాగస్వామ్యంతో మూలధనాన్ని ప్రోగు చేసుకొని నిర్వహించుకుంటున్నారని ఇవి లాభాల్లో కొనసాగుతున్నాయని అన్నారు. ఎలాంటి నిధులను సహకార సంఘాలకు ఇవ్వనటువంటి ప్రభుత్వం సహకార వ్యవస్థలో జోక్యం చేసుకోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికే ప్రభుత్వము 2000 కోట్ల రూపాయలు తమ మూలధనం నుండి రుణంగా తీసుకున్నదని రైతులకు సహకరించాల్సింది పోయి రైతుల అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న నిధి నుండి రుణం పేరిట తీసుకోవడం సరికాదని అన్నారు. జిల్లావ్యాప్తంగా 57 సహకార సంఘాలు ఉన్నాయని వాటి అన్నిటికీ ఎన్నికల విధానం లేకుండా నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయాలనుకోవడం మూర్ఖపు చర్య అని ప్రభుత్వం పునరాలోచించుకుని సహకార సంఘాలకు గతంలో లాగే ఎన్నికల విధానం కొనసాగించాలని లేనట్లయితే రైతులతో కలిసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలోని మంత్రితో పాటు ఎమ్మెల్యేలు రైతుల పక్షాన నిలబడి గత విధానం లాగే ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని అన్నారు.

## వడదెబ్బకు గురై యువ కూలీ మృతి



**ఎల్కతుర్తి ఏప్రిల్ 24 ప్రజా మంటలు :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేశవాపూర్ గ్రామానికి చెందిన ఏల్తూరి అమర్నాథ్ (31) అనే యువ హమాలీ శుక్రవారం వడదెబ్బకు గురై మృతి చెందాడు. రోజువారీ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న అమర్నాథ్ తీవ్ర ఎండలో పనిచేస్తున్న సమయంలో అస్వస్థతకు గురైనట్లు స్థానికులు తెలిపారు. అనంతరం పరిస్థితి విషమించడంతో ఆయన మృతి చెందినట్లు సమాచారం.మృతుడికి భార్యతో పాటు ఐదేళ్ల వయసు గల చిన్నారి కుమార్తె ఉన్నారు. కుటుంబానికి ఆధారమైన అమర్నాథ్ ఆకస్మిక మృతితో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

